


# నవభూమి హైదరాబాద్

17 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in


## రాష్ట్రానికి రూ.10లక్షల

# కోట్లు ఇచ్చాం



- మరో రూ.10 లక్షల కోట్ల రుణ సాయం
- కేంద్ర మంత్రిగా ఏం చేశానో చర్చకు సిద్ధం
- నాసిరకం ఉక్కు వల్లే బయ్యారంలో.. ఫ్యాక్టరీ పెట్టలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టీకరణ

**వరంగల్-నవభూమిబ్యూరో:** 'కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి రూ.10లక్షల కోట్లు తీసుకువచ్చాను. మరో రూ.10లక్షల కోట్ల రుణాలను రాష్ట్రానికి ఇప్పించాను. కేంద్ర మంత్రిగా ఏం చేయలేదని చెప్పే వాళ్లు దమ్ముంటే బహిరంగ చర్చ పెట్టండి.. నేను సిద్ధంగా ఉన్నా..' అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. ఆదివారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'రూ.7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఫ్యాక్టరీని ప్రారంభించాం. రూ.816కోట్లతో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించాం. రూ.1.35లక్షల కోట్లతో రాష్ట్రంలో జాతీయ రహదారులను నిర్మించాం. మరో రూ.80వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కోసం రూ.7,500కోట్లు వెచ్చించాం. ట్రైబల్ వర్సిటీ కోసం 1,000కోట్లు ఇచ్చాం. ఇలా పదేళ్లలో అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు ఇచ్చింది. బయ్యారంలో నాసిరకం ఉక్కు ఉండటం వల్లే ఫ్యాక్టరీ పెట్టలేకపోయాం. కేంద్రం ఫ్యాక్టరీ పెట్టకుంటే తామే.. పెడతామని 2018 ఎన్నికల్లో చెప్పిన కేసీఆర్.. ఆ పని ఎందుకు చేయలేదో చెప్పాలి..?" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనను బీజేపీ సమర్థిస్తుందని కిషన్‌రెడ్డి తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో కులగణన చేయలేదని, కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీ సంఘం కూడా కులగణనను సమర్థించటం లేదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై మొదట రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీ గణన పూర్తి చేసి, బీసీ సంఘాలను ఒప్పించి కేంద్రానికి బిల్లు పంపిస్తే, దాని ఆమోదానికి ప్రధానిని ఒప్పిస్తామని తెలిపారు. మోదీ కులంపై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. ముందు రాహుల్‌గాంధీ కులం చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయటం లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎసపైన వచ్చిన వ్యతిరేకత.. 12 నెలల్లోనే కాంగ్రెసపై వచ్చిందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతీవారం ఏదో ఒక సమస్యను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీవారం ఢిల్లీకి వెళ్లి హాజరు వేసుకునే సీఎం దేశంలో ఒక్క రేవంత్‌రెడ్డేనని విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# అధికారుల తీరుపై సంతృప్తి లేదు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక తప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించా రు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపిస్తోందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానని, అప్పట్లో జిల్లా కలెక్టర్లు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని తెలిపారు.


ఇప్పటికీ తాను గ్రామాలకు వెళ్లినప్పుడు.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం తమ గ్రామానికి వచ్చిన కలెక్టర్ గురించి అక్కడి ప్రజలు గుర్తు చేస్తుంటారని చెప్పారు. దీనిని బట్టి నాటి అధికారులు ప్రజలతో ఎలా ఉన్నారో, ఎలాంటి ముద్ర వేసుకున్నారో నేటి అధికారులు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారులు.. రాజకీయ నాయకులు ఏదైనా విషయాన్ని ప్రస్తావించినప్పుడు అందులోని లోటుపాట్లను, దాని వల్ల వచ్చే నష్టాన్ని చెప్పేవారని సీఎం రేవంత్ అన్నారు. చట్టవిరుద్ధంగా వెళితే భవిష్యత్తులో తలెత్తే సమస్యను వివరించేవారని, నాయకులను అప్రమత్తం చేస్తూ.. జరగబోయే పరిణామాలను గుర్తుచేసే వారని తెలిపారు. కానీ, ఈ రోజుల్లో అలా చెప్పడం తగ్గిపోయిందన్నారు. "ఇందుకు కారణమేంటో నాకు తెలియదు. కానీ, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌ను సంతోష పెట్టాలనో లేక తనకు తాను సంతోషపడాలనో.. రాజకీయ నాయకులు తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ అమలు చేస్తున్నారని అనుకుంటున్నా" అని రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, వారి చదువు, అనుభవం వేర్వేరు కావచ్చునని, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖను కూడా ఇవ్వవచ్చుని, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ జాబ్‌కు, వారి చదువుకు ఏమాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు. అందుకే తమకు అవగాహన కల్పించడానికి సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం అధికారులు అవసరమవు తారని తెలిపారు. వారు ఏ ఫైలు వచ్చినా.. అందులోని తప్పొప్పులను తమకు వివరించాలని అన్నారు.

**అలాంటి వారికి తప్పక గుర్తింపు ఉంటుంది..**


నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలని, అలాంటివారే ప్రజల మనసులో నిలిచిపోతారని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు దృష్టి సారించాలని తాను కోరుకుంటున్నానన్నారు. కలెక్టర్లు, ఎస్పీలను తరచూ మాజీ అధికారులతో సదస్సుల ద్వారా కలుసుకునే అవకాశం కల్పించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. గోపాలకృష్ణనాయుడు తన ఆరు దశాబ్దాల అనుభవాన్ని గ్రంథ రూపంలో నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ అని ప్రశంసించారు. దేన్నయినా కొనవచ్చునని, అనుభవాన్ని మాత్రం కొనలేమని పేర్కొన్నారు. సివిల్ సర్వెందరికీ ఈ పుస్తకం దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకరన్, మన్మోహన్‌సింగ్, శేషన్‌లను గుర్తుకుతెచ్చుకోవాలని సీఎం సూచించారు. నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ కాగా, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన వ్యక్తి శేషన్ అని అన్నారు. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. అలాంటి సివిల్ సర్వెంట్ల అనుభవాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు.

# పట్టపగలే ఒకని దారుణ హత్య

- ఓ వ్యక్తిని నడి రోడ్డుపై కత్తులతో దారుణం చంపారు
- తాగిన మైకంలో తల్లిని ఇబ్బందులు పెడుతుండటంతో అన్నను చంపిన తమ్ముడు



**మేడ్చల్- ఫిబ్రవరి (నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ జాతీయ రహదారి బస్ డిపో ఎదుట దారుణ హత్య జరిగింది.. హత్యకు గురైన వ్యక్తి ఉమేష్(30) ను అతని సోదరుడు మరో వ్యక్తితో కలిసి కత్తితో పొడిచి, చంపాడు. కుటుంబ కలహాల కారణంగా ఈ దారుణానికి ఒడిగట్టినట్టు సమాచారం. కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన ఉమేష్ కుటుంబం లేబర్ వృత్తి చేసుకుంటూ మేడ్చల్‌లో నివాసం ఉంటున్నారు ఉమేష్ రోజు మద్యం సేవిస్తూ తన తల్లితో గొడవపడేవాడు ఎన్నిసార్లు వద్దని వారించిన ఉమేష్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసుగు చెందిన తమ్ముడు రాజేష్ వాళ్ల కజిన్ లక్ష్మణ్‌తో కలిసి ఈరోజు మేడ్చల్లో నడిరోడ్డుపై కత్తులతో నరికి హత్య చేశారని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు





మద్యానికి బానిసై కుటుంబ సభ్యులపై వేధింపులకు పాల్పడుతుండడంపై విసిగిపోయిన అతని తమ్ముడు హత్యకు పూనుకున్నట్టు మేడ్చల్ ఏ.సి.పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలిపారు. ఈ కేసును మేడ్చల్ పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించాలి: టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి సినీ నిర్మాత భిక్షపతి విజ్ఞప్తి



**ఖైరతాబాద్ ఫిబ్రవరి 16 (నవ భూమి ప్రతినిధి):**–కాంగ్రెస్ నాయకులు సినీ నిర్మాత శ్రీ ముప్పు భిక్షపతి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడను మర్యాదపూర్వకంగా శనివారం ఉదయం హైదరాబాదు నగరంలోని గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పటిష్టతకు తాను గట్టిగా కృషిచేస్తానని, బీ. సి. వర్గాలకు చెందిన తనకు మంచి గుర్తింపు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అర్హతలు వున్న తనకు రానున్న నామినేటెడ్ పోస్టులలో తనకు అవకాశం కల్పించాలని మనవి చేశారు. టి.పి.సి.సి. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించగలమని హామీ ఇచ్చినట్లు భిక్షపతి తెలిపారు.

# యర్రమిల్లి రామారావుకి 66వ జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవ భూమి ప్రతినిది:**–సీనియర్ పాత్రికేయుడు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కౌన్సిల్ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు కి 66వ జన్మదిన శుభాకాంక్షలు అందజేసినమామిడి సోమయ్య,రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ.

# ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవభూమి:**–తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫషీ హుస్సేన్ మహమ్మద్ షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాశించారు.



మల్లి ఖార్జున స్వామిని దర్శించుకున్న: కాంగ్రెస్ నాయకులు సోంటి పున్నారడ్డి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మెట్టుకానిగూడ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి.

నవభూమి ప్రతినిధి–కుత్బుల్లాపూర్.

# 214లో ప్రభుత్వ భూమిలో జోరుగా అక్రమ నిర్మాణాలు: పట్టించుకోని రెవెన్యూ అధికారులు సిబ్బంది

- కోట్లాది రూపాయల ప్రభుత్వ భూముల స్వాహా
- అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా..అటువైపు తొంగి చూడని అధికారులు
- భూబకాసురులకు సెలవులు వచ్చాయంటే పండుగే
- ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారులు విఫలం







**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 16:** రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపం– సిబ్బంది అలక్ష్యం తో 214లో కోట్లాది రూపాయల భూములు మాయమౌతున్నాయని విమర్శలు వస్తున్నాయి. విఆర్ఏలు మాత్రం అందినంత భూబకాసురుల నుంచి అందినందినంత దండుకుంటు, అటు వైపు చూసిన దాఖలాలు లేవ్, సెలవు దినాలు వచ్చాయంటే భూబకాసురులకు పంటపండినట్లే, అమాయకుల నుంచి లక్షలు వసూలు చెయడం వారికి వెన్నతో పెట్టిన విద్య, రెవెన్యూ అధికారులు ఉన్న ఏమి చేస్తానున్నారనీ ప్రతిపక్షాలు నిలదీశారు. ఖాళీ స్ధలాలు కన్పిస్తే అక్క డ తెల్లారే సరికి రాలిపోవడం, మేస్త్రి లను, పనివాళ్ళు ను రేడి పెట్టి,రూపములు కొట్టడం,సన్నంమేయడం,అమ్మేసీ లక్షల రూపాయలు దండుకోవడం మొదటి నుంచి నేర్చుకున్న విద్య, రెవెన్యూ లో క్రింది స్ధాయి అధికారులను, సిబ్బంది తో భూబకాసురులు మీలాఖతై ప్రభుత్వ స్థలాలను కాజేయడం వారి పని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు లు అందదండతో అధికారులు రంగంలో దిగి,జేసిబితో కూల్చివేతలు చేయడంతో లక్షల రూపాయలు పేట్టి మోసం పోయామని లబోదిబో మొత్తుకుంటున్నారు. భాధీతులు భూబకాసురులను ఆశ్రయించి తమ పరిస్దితి ఏంది ఎక్కడ ఉండాలనీ నిలదీస్తే, చూద్దామని దాటేస్తు పోతారు. అధికారులు మెము చేయాలమ్మ అంటారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్ దే హవా అని అంటున్నారు. రూమ్ కట్టాలంటే ముందు డబ్బు లు ఇవ్వాల్సిందే అంటున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు చూస్తు పోతుంటారంటే ఏంతో వరకు పనిచేస్తున్నారో అర్దం చేసుకోవాలి. రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వం స్థలాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**సూరారం డివిజన్ వైష్ణవి నగర్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామి వారి అశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలను తొలగించి శుభాలను చేకూర్చే లక్ష్మీ గణపతి స్వామివారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వేమన్ రెడ్డి, యాదగిరి, అధ్యక్షులు వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాధ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.









## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి:**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సాయి సృజన్ -రమ్య మాలిక లక్ష్మీలకు తన ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర సమీప బంధువులు గుండ్లపల్లి రామారావు-నిర్మల కుమారుడు సాయి సృజన్ పెళ్లి రాజమండ్రి వాస్తవ్యులు రుద్రగడ శ్రీనివాస్-మంగతాయారుల ఏకైక కుమార్తె రమ్య మాలిక లక్ష్మీతో ఈనెల 12వతేదీన బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఉన్న మంజీర ఇంటర్నేషనల్ కన్వెన్షన్ హాలులో జరిగిన పెళ్లి జరుగగా,వీరి రిసెప్షన్ గండిపేట మండలం మంచిరేవుల లో శనివారం రాత్రి ఘనంగా ఏర్పాటైంది.ఈ వివాహ విందుకు ఎంపీ వద్దిరాజు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు సాయి సృజన్ -రమ్య మాలిక లక్ష్మీలను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు గుండ్లపల్లి రామారావు-నిర్మల,రుద్రగడ శ్రీనివాస్-మంగతాయారు, రామారావు తమ్ముడు, ప్రముఖ న్యాయవాది,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శేషగిరిరావు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్‌నందు వైభవోపేతంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ స్వామి వారి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్, వెంకట్, పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)-** గాజులరామారం చిత్తారమ్మ దేవి దేవాలయలోని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి "రజతోత్సవ వేడుకలు జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. రేణుక ఎల్లమ్మ తల్లి దయ, కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్ తదితర పాల్గొన్నారు.

# 120కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల స్వాహా
- అక్రమ నిర్మాణాలకు అడ్డా 120 కాలనీ
- భూబకాసురులు ప్రజాప్రతినిధులతో అధికారులపై వత్తిడి చేయించి మరీ దందా
- భూబకాసురులకు 120కాలనీలోని ప్రభుత్వం భూమి అంటే నిత్యం పండుగే

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)** డి పోచంపల్లి పరిధిలోని 120కాలనీ లోని కోట్లాధీ ప్రభుత్వ భూములు మాయమౌతున్నాయనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. 120కాలనీలోని డాక్టర్ బస్తీ చంద్రశేఖర్ కాలనీ తదితర బస్తీలు ఏర్పడాయి.బీఆర్ఎస్ హయంలోనే ప్రభుత్వం భూములు కబ్జాకు గురైయాయని విమర్శలు వస్తున్నాయి. ప్రజా ప్రతినిదులు అండతోనే కోట్ల రూపాయల భూములు మాయమ్యాయి. అంటున్నారు. మరో ప్రక్క 58,59 జీవోలతో బ్రోకర్లు పట్టాలు,ట్రాక్స్ లు ఉన్నాయనీ ,రోజు రూమ్ లు నిర్మాణాలు చేసి, 10నుంచీ 20లక్షలకు అమాయకులకు అమ్మే సి సోమ్మ చేసుకోవడం వారికి వేళ్ళతో పెట్టిన విద్య.రెవెన్యూ ఆదికారులు కూల్చి వేస్తే,తమకేమి సంబంధం లేదనీ తపుకుంటారు.తమ డబ్బులు తమకు ఇవ్వ మని అడిగే తర్వాత చూద్దాం మనీ దాటేస్తుండడంతో ఇప్పుడు మా పరిస్థితి ఏంది నీ లబోదిబో మెంటు,రోడ్డు నా పడాల్సిందే అంటారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది ని మంచి చేసుకొని వారు ఆడిందే ఆంటీ పాడిందే పాట, జిల్లా రెవెన్యూ అధికారులు కుత్బుల్లాపూర్ లోని ప్రభుత్వ భూములపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.120కాలనీ 100ల ఎకరాలో ప్రభుత్వం స్థలం విస్తరించిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రభుత్వ కాపాడాల్సిన బాధ్యత ఏంతైనా ఉందనీ అంటున్నారు.









# ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వార్డు నెం.132, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, ఏ ప్రభుత్వంమైనా ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు.. అనంతరం స్థానికులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహా, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి, మరియు స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అల్వాల్లో జీనియస్ టాట్స్ నూతన పాఠశాల ప్రారంభం






అల్వాల్ , నవ భూమి ప్రతినిధి , ఫిబ్రవరి 16 :అల్వాల్ సర్కిల్ పరిధిలోని 134 డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ లో సాయిబాబా టెంపుల్ వెనుక భాగం లో జీనియస్ టాట్స్ స్కూల్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి రైతు సహకార సంఘ మాజీ చైర్మన్ తోట దశమంత రెడ్డి లు. పిల్లలకు అన్ని రకాల గేమ్స్ యోగ మ్యూజికల్ క్రాఫ్ట్ అండ్ పెయింటింగ్ క్లాసెస్ కూడా ఉంటాయని నిర్వాహకులు డైరెక్టర్ బిందు ప్రియా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి అనురాధ రెడ్డి స్వాతి రెడ్డి దివ్య రెడ్డి రాజశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు అరుణ్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న..ప్రజలందరినీ సల్లంగా చూడాలి: బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)గాజుల రామారం మెట్కని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగారై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శివ నాయక్, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్ రాజ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన మాలమహానాడు నేతలు

- తాజా జనాభా లెక్కలు చేయాలని
- అధిక లబ్ధి పొందిన జాబితా విడుదల చేయాలి
- ప్రస్తుతం నిర్వహిస్తున్న పద్ధతి సులభతరం కాదు





కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి , ఫిబ్రవరి 16 :-రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ లో మాలలకు జరిగిన అన్యాయాన్ని నాయకులు ఎత్తిచూపారు . 2011 జనాభా లెక్కలు వర్గీకరణ కు ఆమోదయోగ్యంకాదని స్పష్టీకరణ 2011లో ఉప కులాల వారీగా జనాభా లెక్కలు జరుగలేదు అని వివరించారు. అందులోనూ ఆ జనాభా లెక్కల కు వర్గీకరణ చేసిన లెక్కలకు 2 లక్షల కు పైగా వ్యత్యాసమున్నది అంకెలను చూపారు . 2011 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఆంధ్రకు చెందిన మాలలు కొంత ఎక్కువగా లబ్ధి పొంది ఉండటం వాస్తవం కానీ తెలంగాణలోని మాలలు మాదిగల కన్నా వెనుకబడ్డ మాట కాదనలేని నిజం వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న 2014 నుండి 2024 వరకు ఎస్సీ లలో విద్య, ఉద్యోగాలలో, ప్రభుత్వ స్కీం లైన దళిత బంధు, భూమి, సబ్సిడీలు, రాజకీయ పదవుల లో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలతో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ శాతాన్ని పెంచి పంజాబ్ రాష్ట్రం మాదిరిగా రెండు గ్రూప్‌లు గా విభజించి సమానంగా కేటాయించాలని, లేదా తమిళనాడు తరహాలో ఉమ్మడి రిజర్వేషన్లను అలాగే ఉంచి, రిజర్వేషన్ శాతాన్ని పెంచి దానిని అత్యంత వెనుకబాటుకు గురైన వారికి కేటాయించాలని కోరారు. ఒకవేళ వర్గీకరణను ఇలాగే ఉంచదలిస్తే గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన కులాలకు 3 శాతం రిజర్వేషన్ ను, గ్రూప్ 2 లో కొంత మెరుగైన స్థితి లో ఉన్న మాలలను ఉంచి 6 శాతం రిజర్వేషన్ ను, గ్రూప్ 3 లో మరింత మెరుగైన స్థితి లో ఉన్న మాదిగలను ఉంచి 6 శాతం రిజర్వేషన్‌ను కేటాయించాలని, కులాల వారీగా వర్గీకరణ చేయాలని సుప్రీం కోర్టు ఎక్కడ చెప్పలేదని తెలియజేయటం జరిగింది. మాలల మనోభావాలను పట్టించు కోకుండా ఏకపక్షంగా మాలలకు నష్టం జరిగేలా వర్గీకరణ చేస్తే నికర ఓటు బ్యాంకు గా ఉన్న మాలలను దూరం చేసుకోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన గొయ్యి తనే తవ్వుకున్న చందంగా ఉంటుందని వారు సూచించారు. మాల సంఘాల ప్రతినిధులతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్ని విషయాలను పరిశీలించి తగు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య నాయకత్వం లో ఉప ముఖ్యమంత్రి నీ కలిసిన వారిలో కో చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాంచందర్, గోపోజు రమేష్,, బేరా బాలకిషన్, తాళ్ళపెల్లి రవి, ఆవుల సుధీర్, విశాల్, ఉమాకంత్, శ్రీమతి సరళ, లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవాల్లో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని కోరారు. అమ్మవారి రజతోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ముత్యపాక సహదేవ్, పెరిమాల రవి, ముత్యపాక నర్సింగ్ రావు, బైగన్ నర్సింగ్ రావు, తుపాకుల నర్సింగరావు, తుపాకుల సురేష్, పెరిమాల రాకేష్, మరియు చిత్తారమ్మ ఆలయ చైర్మన్ అంతయ్య గౌడ్ , ఇంద్రసేనారెడ్డి, ఆర్ బాలరాజ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులు,ప్రజలు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# నేటి నుంచి దుండిగల్‌లో కులగణ సర్వే




కుత్బుల్లాపూర్ - నవభూమి:మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఈరోజు నుంచి అనగా 16.2 2025 నుండి 28.02. 2025, వరకు స్వీప్ సర్వే , అనగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, వివరాలు నమోదు చేసుకోకుండా మిగిలిన వారు ఎవరైనా ఉంటే ఈ 12 రోజులు సర్వే చేయించుకోవచ్చని కమిషనర్ తెలిపారు, అదేవిధంగా మున్సిపల్ ఆఫీసు నందు ప్రజా పాలన కేంద్రం, హెల్ప్ డెస్క్ ను ప్రారంభించడం జరిగింది. ఎవరైనా పైన చూపించిన కుల గణన చేసుకొ పోయి ఉంటే వారు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా గాని, ఆన్ లైన్ ఫీల్డ్ సర్వే ఫామ్ ద్వారా గాని, మీ ఇంటికి వచ్చే ఎనిమినేటర్ ద్వారా గాని, ఫామ్ నింపి ఇవ్వచ్చు, దాని కొరకు మున్సిపల్ ఆఫీసు నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజా పాలన సేవ కేంద్రం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 129 డివిజన్ పరధిలోని మెట్టుకానిగూడలో లిశ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయం కమిటీ సభ్యులు నిర్వహించిన మల్లన్న జాతరలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, బాల మల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ ట్రాన్స్‌ఫోర్ట్ అథారిటీ మెంబర్‌గా నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద తన రోజువారి కార్యాచరణ లో భాగంగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు స్వీకరించి, జైపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూనశ్రీశైలంగౌడ్మాట్లాడుతూ.నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ప్రజా పాలనలో సకల సంక్షేమం ప్రజాహితంగా ముందుకెళ్తుంది అన్నారు..ఈయన కార్యక్రమంలో ప్రజలు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## మార్కెట్ చైర్మన్ మధును కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 (నవభూమి ప్రతినిధి):** గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని ఇబ్రహీంపట్నం ఐఎన్టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇలాంటి మరెన్నో పదవులను అధిరోహించాలని, ప్రజాసేవలో తనదైన ముద్రవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ నాయకులు పల్లటి భాస్కర్, ఎండీ జహంగీర్, ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమంలో

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ పార్క్ స్థలంలో సమావేశమై నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి లీడర్ కొలన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ గా రెడ్డిపల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి కాలప్ప, జనరల్ సెక్రెటరీ దేవరాజ్ ఉదయ్, ప్రచార కార్యదర్శి గా కోటేష్ యాదవ్ మరియు ప్రవీణ్ చారి, కోశాధికారిగా మోహన్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న ఇప్పుడు ఎన్నుకోబడిన వారికి తెలియజేస్తే వారు మాకు తెలియజేస్తారు వీలైనంత త్వరగా ఆ పనిని నిర్వర్తించడానికి ప్రయత్నిస్తాము మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీకు మేమున్నాము అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఆవుల రాము యాదవ్, మోరంపూడి శ్రీనివాస్ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.










## అనుమతి రెసిడెన్షియల్- నిర్మాణం కమర్షియల్


- అనుమతి మూడంతస్తులు -నిర్మించింది ఆరంతస్తులు
- ఎన్‌ఓసి లేకుండానే ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ శాఖ
- రెసిడెన్షియల్ బిల్డింగ్‌కి హెూటల్ ట్రేడ్ లైసెన్స్ ఎలా ఇస్తారు ?
- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిణి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి16:** (నవభూమి ప్రతినిధి)162,163,164,165/ ప్లాట్ నెంబర్ 292, ప్రగతి నగర్, నిజాంపేట్ కార్పొరేషన్ నందు స్టిల్ -3ఫ్లోర్ రెసిడెన్షియల్ భవన నిర్మాణానికి అనుమతులు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా స్టల్ం5 - పెంట్ హౌజ్ అంతస్తులు కమర్షియల్ అనుమతుల్లేని ఆక్రమణ నిర్మాణం కాకుండా పైన రేకుల షెడ్డు కూడా వేయడం జరిగింది. ఈ విధంగా టిఎస్ బి పాస్ ద్వారా స్టల్ం3 అంతస్తుల నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ ఇన్స్టంట్ అనుమతులు (273020/0086/2023) పొందడం జరిగింది. నిర్మాణం మాత్రం స్టల్ం5- పెంట్ హౌజ్ అంతస్తులు కమర్షియల్ నిర్మాణం జరిగింది. ఈ విధంగా మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రెండు అక్రమంతాస్తులు నిర్మాణం కాకుండా రేసిడెన్షియల్ అనుమతి తీసుకొని, కమర్షియల్ నిర్మాణం కాబట్టి ఈ బిల్డింగ్ నిర్మాణం అనుమతులు తీసుకునేటప్పుడు మార్టేజ్ కింద 48 స్వర్ యాడ్స్ చేయడం జరిగింది. ఈ విధంగా నిబంధనకు విరుద్ధంగా అనుమతులు లేని రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం చేశారు కాబట్టి వీరికి ఆకుపెండెన్స్ ఎన్‌ఓసి వచ్చే అవకాశం లేదు, కానీ విద్యుత్ అధికారులు తెలంగాణ మున్సిపల్ ఆక్ట్ 2019 సేక్షన్ 178(4) ఎలక్ట్రికల్ అండ్ వాటర్ సప్లయ్ ఇచ్చారు. విద్యుత్ సప్లై విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయరాదు. కానీ ఇప్పటికే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చేయడం జరిగింది, రెసిడెన్షియల్ నిర్మాణాన్ని ఉండడంవల్ల రెసిడెన్షియల్ కోటాలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పానెల్ బోర్డు కమర్షియల్ హెూటల్ కి ఏ విధంగా ఏర్పాటు చేశారు? కావున ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కి బిల్డింగ్ ఆకుపెన్సిఎన్‌ఓసి వచ్చేవరకు విద్యుత్ సప్లై కానీ విద్యుత్ మీటర్లు కానీ మంజూరు చేయరాదు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్యానెల్ బోర్డు ఏర్పాటు చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.







# మహేందర్ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యుల ఘన నివాళి




**హైదరాబాద్ 16 ఫిబ్రవరి ( నవభూమి):** నాంపల్లి శాంతినగర్ కు చెందిన ఆల్వాల మహేందర్ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యుల ఘన నివాళి మధ్య నిర్వహించారు. మహేందర్ కుటుంబాన్ని శాశ్వతంగా విడిచి ఏడాది కావస్తున్నా ఆయన జ్ఞాపకాలు ఇంకా గుండెలను పిండేస్తున్నయని తల్లిదండ్రులు అల్వాల కమలమ్మ, మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డ కంకుదూరు రావడం భరించలేని వేదనగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మల్లేష్ భార్య అల్వాల సరిత తన భర్తను జ్ఞాపకం చేసుకుని కన్నీరు మున్నీరయ్యారు. పిల్లలు వరుణ్ విగ్నేష్ తో పాటు తాను ఆయన గురించి ఏడవని రోజు లేదని, భర్త జ్ఞాపకాలు నిరంతరం నన్ను దహించే వేస్తున్నాయని పిల్లలు తండ్రి కోసం పడే వేదన, కష్టం మరి ఇంకెవరికి రాకూడదని ఆమె విచార వదనంతో తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు విశేషంగా పాల్గొని మహేంద్ర సంతాపం తెలియజేశారు.

# ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవభూమి ప్రతినిధి:**-తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించి ప్రజల 70 ఏళ్ల కలను నిజం చేసిన మహానేత కేసీఆర్ అని ఆయన కొనియాడారు.పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది బంగారుమయం అయ్యిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు అందరూ కూడా దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగ అని ఆచరణలో నిరూపించిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు వివరించారు.గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలవ్వ కుండా మహత్తరమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి రికార్డు సమయంలో పూర్తి గావించి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర ప్రస్తుతించారు.కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పి అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యతో పాటు పోషకాహారాన్ని అందించారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ అభివృద్ధి ప్రధాత, తెలంగాణ జాతిపిత జన్మదినం సందర్భంగా సోమవారం (రేపు, 17వతేదీ)మనమందరం పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుదామని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత




**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** మండల పరిధిలోని సకినవీడు గ్రామానికి చెందిన ముద్ర గడ్డ శ్రీను కు మంజూరైన సీఎం సహాయనిది చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా వెంకట నారాయణ మాట్లాడుతూ ముద్రగడ్డ శ్రీను అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకొని వైద్యానికైనా ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పించాలని దరఖాస్తు చేసుకొనగా ప్రభుత్వం నుండి మంజూరైన సహాయనిధి చెక్కు బాధితుడు శ్రీనుకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేసే అధికారులను

# జనం మరిచిపోరు: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవ భూమి ప్రతినిధి:**-గోపాలకృష్ణ అనుభవాలను ఈ పుస్తకంలో నిక్షిప్తం చేయడం సంతోషం ఆరు దశాబ్దాల తన అనుభవాన్ని నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ ఏదైనా కొనవచ్చు కానీ ఎక్స్పీరియన్స్ ను కొనలేం సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నా ఆనాటి నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు ఆయన ప్రత్యక్ష సాక్షి ఈసందర్భంగా ముగ్గురు వ్యక్తులను మనం గుర్తు చేసుకోవాలి శంకరన్, శేషన్, మన్మోహన్ సింగ్ నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శేషన్ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ వారి అనుభవాల నుంచి సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉంది గతంలో అధికారులు రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే అందులోని లోతుపాతులు, లాభ నష్టాలను వివరించేవారు కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయింది.రాజకీయ నిర్ణయాలపై నాయకులకు అధికారులు విశ్లేషణ చేసి చెప్పాలి గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారు రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులను ఎక్కువ గుర్తుంచుకునేవారు కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదు అధికారుల ఆలోచనలో, విధానంలో మార్పు రావాలి నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలి అలాంటి వారే ప్రజల మనసులో ఎక్కువకాలం గుర్తుంటారు ఆ దిశగా రాష్ట్రంలో అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నా









# కార్మికుల సంక్షేమానికి జి సంజీవరెడ్డి ఎనలేని కృషి

- ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేశ్ గౌడ్
- సంజీవరెడ్డి జన్మదిన వేడుకల్లో పట్నం ఐఎన్టీయూసీ నాయకులు






**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 (నవభూమి ప్రతినిధి):**-ఐఎన్‌టీయూసీ జాతీయ కమిటీ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నగరంలోని గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షతన మాజీమంత్రి, మాజీ ఎంపీ, ఐఎన్టీయూసీ జాతీయ కమిటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ మాట్లాడుతూ సంజీవరెడ్డి కృషి వల్లే ప్రపంచంలోనే ఐఎన్‌టీయూసీకి ప్రత్యేకంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఆయన దేశంలోని కార్మిక వర్గాలకు మార్గ దర్శకంగా నిలుస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని వివరిం చారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఐఎన్‌టీయూసీని నియోజకవర్గంలో బలోపేతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ నాయకులు పల్లటి భాస్కర్, ఎండీ జహంగీర్, ప్రేమ్ కుమార్ లు ఉన్నారు.

# శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 130 డివిజన్ సూరారం పరధిలోని వైష్ణవి నగర్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవభూమి ప్రతినిధి:**–తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ బహుజనుల సంగీటితంఉద్యమం చేద్దాం అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ కోరారుబీసీలు మార్పు కావాలి మార్పు రావాలి ఆ మార్పు మనతోనే మొదలవ్వాలి అవినీతి అంతం కావాలి నీతి నిజాయితీగల పాలన రావాలి అందుకు విలువలతో కూడిన బీసీ బహుజన చైతన్యముతో సరికొత్త రాజకీయ పార్టీలు పెట్టుకుందాం ఆవిశ్రమంగా కృషి చేద్దాం పట్టభద్రులు ఎన్నికల్లో బీసీలను గెలిపించుకుందాం రాబోయే స్థానిక ఎన్నికలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపాలిటీలో ఎన్నికలో బీసీలు గెలిపించుకుందాం బీసీల సత్తా చాటుదాం మన బతుకులు మారాలంటే ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పార్టీలకు అతీతంగా పనిచేయాలని అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ కోరుకుంటున్నాం తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సామాజిక బహుజన రాజకీయ అవగాహన సదస్సులు పెడదాం ప్రజలకు ఓట్ల విలువ తెలియచేద్దాం. ఇకనుంచి మన ఓట్లు మనమే వేసుకుందాం అందుకు రాజకీయ పార్టీ అని వారికి పార్టీ లేకుండా రాజ్యాధికారం రాదు సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకుందాం. అందుకోసం సమయత్వం ఐదాం ఆశయాల సాధన కోసం ఆలోచనలు పంచుకుందాం గత అనుభవాలను కలబోసుకుందాం కలిసికట్టుకు అడుగులు ముందుకేద్దాం కదము కదం భుజం భుజం కలిసి మన ముందుకు పోదాం విజయ పంథల సాగుదాం ఓట్లు సీట్లు మానేయ అని ఇనాదద్దాం నిరుపిద్దాం అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ కోరారు విజ్ఞప్తి చేశారు నిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడుపిలి రాజేందర్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్రం నవ సంఘర్షణ సమితి కార్యవర్గ సభ్యుడు నాలెం శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న, బీసీలు అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నాం కృషి చేద్దాం

అప్క గజేందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ



**ములకలపల్లి ఫిబ్రవరి 16 నవభూమి:** ఆరు గ్యారంటీలో అమలు కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం చలో హైదరాబాద్ లో ఈనెల 20న జయప్రదం చేయండని మండలంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆరు గ్యారంటీల అమలు కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ములకలపల్లి మండలం గుట్టగూడెం, రాచన్న గూడెంలో గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణలు చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరు గ్యారెంటీలు 4260 హామీలు ఇచ్చి వాటి అమలు కోసం ప్రయత్నాలు కూడా చేయడం లేదని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం విసిగిపోయిన జనం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు ఇస్తారని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దినెక్కించారని ఆ విషయాన్ని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలకు పూనుకోవడం లేదని ఆయన అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, పోడు భూముల పట్టాలు, సీతారామ ప్రాజెక్టు నీళ్ళు,ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ఆచరణలో కూడా లేవని ఆయన అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న పోడు భూములను సాగుదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ జిల్లాలో ప్రవహిస్తున్న సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఈ జిల్లాకు ఇచ్చిన తర్వాత బయట ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు.ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుకై ప్రజలంతా అధిక సంఖ్యలో ఈనెల 20 న హైదరాబాద్ కార్యక్రమానికి పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు వంక సురేష్, దుబ్బ వెంకటేష్, మడిమి చంద్రం, భాస్కర్, లక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

- ఒక్కో అంతస్తుకు లక్షల్లో అమ్యామ్యాలు దండుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..
- ప్రభుత్వ సెలవుల రోజుల్లో శరవేగంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు..
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్...





**నాగారం,ఫిబ్రవరి16,(నవభూమి న్యూస్):**–అక్రమ దారులు తమ పలుకుబడిని ఉపయోగించి సెటప్ బాక్స్ లేకుండా అడ్డగోలుగా భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై అనేక ఫిర్యాదులు, అధికారులపై ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్నతాధికారులు పెద్ద మొత్తంలో నగదుపుచ్చుకొని అక్రమ కట్టడాన్ని కూల్చివేయకుండా గట్టిగా సపోర్ట్ చేస్తున్నట్లు సమాచారం. నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కో అంతస్తులకు లక్ష రూపాయల్లో అమ్యాన్యాలు దండుకొని జిహెచ్ఎంసి ఖజానాకు భారీగా గండి కొడుతుండడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాన్ని గురించి మొదట నోటీసులు జారీచేసి నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే ఆ కట్టడాన్ని వెంటనే కూల్చివేయాల్సి ఉంది. కానీ ఇక్కడ మాత్రం అధికారులే స్వయంగా నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టడం విస్మయం కలిగిస్తుంది. నాగారం మున్సిపల్ పరిధి 14వ వార్డులోని నేతాజీ నగర్ కాలనీలో ఏకంగా అక్రమ నిర్మాణానికి సంబంధించి పెద్ద మొత్తంలో అధికారులు జేబులు నిండినట్లు గుసగుసలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆస్తులు కాపాడవలసిన అధికారులే కొందరు స్థానిక బడా రాజకీయ నాయకులతో కలిసి అందిన కాడికి దండుకోవడం దారుణమని స్థానికులు వాపోయారు. అన్నం పెట్టే సంస్థకు కన్నాలు వేస్తున్న అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో అక్రమ కట్టడాలు ప్రభుత్వ సెలవుల రోజుల్లో శరవేగంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని వెంటనే కూల్చివేయాలని స్థానికులు సంబంధిత ఉన్నతాధికారులను కోరుచున్నారు.

### లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్

# పిల్లలకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

- కిచెన్ వృధాను కంపోస్ట్‌గా మార్చి మట్టి తోటల అభివృద్ధికి పిల్లలను ప్రోత్సహిస్తున్న లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ - దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్







**హైదరాబాద్–నవభూమిప్రతినిధి:** ప్రకృతి ప్రేమ, సుస్థిర వ్యవసాయం ప్రాముఖ్యతను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించేందుకు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ఎంతో విశేషంగా కృషి చేస్తోంది. కిచెన్ వ్యర్థాలను కంపోస్ట్ తయారీలో ఉపయోగించి, ఇంటి ఆవరణలో లేదా పైకప్పు తోటల రూపంలో సేంద్రీయ కూరగాయల తోటలు పెంచేలా పిల్లలను ప్రోత్సహిస్తోంది. పిల్లలకు చిన్న వయస్సులోనే వ్యవసాయంపై ఆసక్తి పెంచడం ఎందుకు అవసరం? 4 ఏళ్ల నుంచే పిల్లలు నేర్చుకునే ఈ ప్రాక్టికల్ అనుభవం, భవిష్యత్తులో వారికి పెద్ద ప్రయోజనం కలిగిస్తుంది. కృత్రిమ ఎరువులు, రసాయనాలతో నిండిన ఆహార పదార్థాల వాడకం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో, సేంద్రీయ వ్యవసాయం ఒక్కటే ఆరోగ్యానికి మార్గం. అందుకే పిల్లలకు చిన్న వయస్సులోనే ప్రకృతితో మమేకమయ్యేలా చేసి, వ్యవసాయ పట్ల ఆసక్తిని పెంపొందించాలి. లోటస్ లాప్ తల్లిదండ్రుల ప్రోత్సాహం చిన్నారులతో కలిసి సేంద్రీయ తోటలు స్కూల్ నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన వస్తోంది. పిల్లలు ఇంట్లో చిన్న తోటలను తల్లిదండ్రుల సహకారంతో పెంచుతూ, కంపోస్ట్ తయారు చేయడం, విత్తనాలు నాటడం, మొక్కలు పెంచడం, పండిన కూరగాయలను కుటుంబంతో పంచుకోవడం వంటి అనుభవాన్ని పొందుతున్నారు. ఇది వారికి పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారం వంటి అంశాలపై అవగాహన పెంచేలా సహాయపడుతోంది. సేంద్రీయ వ్యవసాయం ప్రయోజనాలు పిల్లలు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు కంపోస్ట్ తయారీ: పిల్లలు స్వయంగా కిచెన్ వ్యర్థాలను ఉపయోగించి సేంద్రు ఎరువులు తయారు చేయడం నేర్చుకుంటారు. నాటిన విత్తనాల సంరక్షణ: మొక్కల పెరుగుదలకు నీటి అవసరం, ఎరువుల శాస్త్రీయ వాడకం గురించి అవగాహన పెరుగుతుంది. తోట నిర్వహణ: మొక్కల పెరుగుదల పరిశీలిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుంటారు. స్వయం పెంచుకున్న ఆహారం: ఇంటి తోట నుంచి స్వచ్ఛమైన సేంద్రియ కూరగాయలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై అవగాహన: చిన్న వయస్సులోనే ప్రకృతిని ప్రేమించేలా చేయడం ద్వారా భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించగలుగుతాం. స్కూల్ మద్దతుతో తల్లిదండ్రుల భాగస్వామ్యం తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, పిల్లలతో కలిసి ఇంట్లో సేంద్రీయ తోటలు పెంచేందుకు స్కూల్ నుండి మార్గదర్శకత్వం అందిస్తున్నారు. పిల్లలకు సేంద్రీయ వ్యవసాయం, తోట సంరక్షణ, ప్రకృతి ప్రేమ వంటి విలువలను నేర్పించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతమైన మార్గంలో తీసుకెళ్లే శక్తి మన పిల్లల చేతుల్లో పెట్టవచ్చు."సేంద్రీయ వ్యవసాయం ఆరోగ్య భవిష్యత్తుకు బాట" లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులు సేంద్రీయ వ్యవసాయాన్ని మాత్రమే కాదు, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు కావడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా, ప్రతి పిల్లవాడికి ప్రకృతితో మమేకమయ్యే అవకాశం కల్పిద్దాం!